09ATP27_09ATP27.qxd 16-11-2025 PM 10:48 Page 1



## ఉరవకొండలో ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

**-వాహనంలో చిత్రపటాన్ని కొలువుదీర్చి ఊరేగించిన కురుబలు**

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త


కనకదాసు చిత్రపటాన్ని ఊరేగిస్తున్న కురుబలు

కురుబల ఆరాధ్య దైవం, ప్రముఖ వాగ్గేయకారుడు భక్త కనకదాసు జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. కనకదాసు చిత్రపటాన్ని అందంగా ముస్తాబు చేసిన వాహనంలో కొలువుదీర్చి డప్పు వాయిద్యాల నడుమ గుంతకల్లు రోడ్డులోని కురుబ సంఘం కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రధాన వీధుల గుండా క్లాక్ టవర్, పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ భక్త కననదాసు యుగ పురుషుడని ఊరూరా తిరుగుతూ తన కీర్తనల ద్వారా అందరికీ దశ, దిశ నిర్ధేశం చేశారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాబాల రేవణ సిద్దేశ్వరస్వామి, ఆకుకూర నాగరాజు, లాలెప్ప, చేజాల ప్రభాకర్, రమేష్, చాబాల ఈశ్వరయ్య, డీలర్ భీమా, చిన్నభీమా, చాబాల గోపాల్, బసవరాజు, కిలారి శ్రీనివాసులు, చేజాల నాగరాజు, కురుబలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హిందూపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై దాడి హేయమైన

**-వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షుడు గందోడి మారేష్**

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త


వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షుడు గందోడి మారేష్

హిందూపురం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు దాడిచేసి ధ్వంసం చేయడం హేయమైన చర్యని వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షుడు గందోడి మారేష్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ దాడి టీడీపీ రౌడీయిజానికి నిదర్శనమన్నారు. పట్టపగలే టీడీపీ కార్యకర్తలు కార్యాలయంలోకి చొరబడి ఫర్నీచర్‌తోపాటు కార్యాలయం అద్దాలను ధ్వంసంచేసి కార్యాలయంలో ఉన్నవారిపై భౌతిక దాడికి తెగబడటం దారుణమన్నారు. ఈ దాడి పోలీసుల సమక్షంలో జరుగడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పనిచేయడం లేదని శాంత్రిభద్రతలు పూర్తిగా క్షీణించాయని స్పష్టమౌతోందన్నారు. ప్రశాంతంగా ఉన్న హిందూపురంలో ఈ దాడి కలకలం రేపి ఫ్యాక్షన్‌ను ప్రేరేపించేలా ఉందన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులు, పోలీసులపైనే ఉందన్నారు.

## గ్రంథాలయ ఉద్యమ పితామహులకు నివాళులు

అమరాపురం నవంబర్ 16 ప్రభాతవార్త


గ్రంథాలయంలో వారోత్సవాల దృశ్యం

అమరాపురం గ్రంథాలయం నందు ఆదివారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమ పితామహుల చిత్రపటానికి లైబ్రరీ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల ర్పించారు. ముఖ్యమైన వ్యక్తులు ఎస్సార్ రంగనాథన్, గాడి చల్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య తదితరులను స్మరించుకోవడం జరిగింది. వారి యొక్క కృషి ఫలితంగా నేడు ప్రజలకు విద్య, విజ్ఞానము గ్రంథాలయాల ద్వారా ఉచితంగా అందుతున్నట్లు గ్రంథాలయ అధికారి ఇబ్రహీం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠకులు మంజునాథ, నాగరాజు, నారాయణ గ్రంథాలయ అధికారి సి ఇబ్రహీం సిబ్బంది నాగరాజు పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

## ఘనంగా చండీయాగం

కనేకల్లు నవంబర్ 16 ప్రభాతవార్త


ప్రజలకు ఉపన్యాసమిస్తున్న స్వాములు

మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ వెనుక ఉమాదేవి అమ్మవారి దేవాలయం నందు ఆదివారం చండీ మహోత్సవం ఘనంగా నిర్వహించారు, ఉదయం శ్రీ నాల్వడి శాంత లింగ శివచార్య స్వాముల వారు, శ్రీ వీరభద్ర శివచార్య స్వాములవారు, శ్రీ చిన్న వీర శివచార్య స్వాముల వారు వీరి సన్నిధానంలోన గంగపూజ శివదీక్ష, నవగ్రహ పూజ, హోమకలశాలతో మహాగణపతి హోమం, రుద్రోహం, చండీ హోమం, పూర్ణహుతి మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు, అనంతరం స్వాములవారి భక్తి ధర్మ సందేశాలు ప్రజలకు తెలిపారు, మధ్యాహ్నం తీర్థప్రసాదాలు వితరణ గావించారు, ఈ కార్యక్రమంలో మెట్టు విశ్వనాథరెడ్డి, కొనకొండ్ల శ్రీరామ్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ వారు, బిజెపి పార్టీ కాపు రామచంద్ర రెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు మరియు వీర శైవ లింగాయత్ వారు, భవాని దీక్షపరులు ప్రజలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లత్తవరం శ్రీక్షేత్రంలో కార్తీక వనభోజనాల సందడి

**-కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో కిటకిటలాడిన క్షేత్రం**

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త


శంకరానందగిరిస్వామికి పత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో వెలసిన శ్రీ క్షేత్రం ఉమామహేశ్వర ఆశ్రమంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక మాసం ద్వాదశి చివరి ఆదివారం కార్తీక వనభోజనాల సందడి కొనసాగింది. ఉరవకొండ పట్టణం నుండే కాకుండా లత్తవరం చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు క్షేత్రానికి చేరుకొని మఠాధిపతి మహేశ్వరానందగిరి స్వామిజీ ఆధ్వర్యంలో చంద్రమౌళీశ్వరస్వామి, శంఖరానందగిరి స్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ కార్తీక దీపాలు వెలిగించారు. ఆశ్రమ ఆవరణంలోని ఉసిరి చెట్లు, నాగులపుట్టవద్ద పూజలు చేశారు. అనంతరం తమవెంట తెచ్చుకున్న వివిధ రకాల పిండి వంటకాలతో ఉసిరిచెట్ల క్రింద వన భోజనాలు నిర్వహించి పిల్లాపాపలతో ఉదయం నుండి సాయంత్రం వరకు సరదాగా గడిపారు.

## పేట వీరభద్రస్వామికు వెండి ముఖ కవచం బహుకరణ

**-రూ.70 వేలతో చేయించిన ఆలయ కమిటీ ఛైర్మెన్ గుడి బండయ్య**

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త


నూతన వెండి ముఖ కవచాన్ని వీరభద్రస్వామి వారికి అలంకరించి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన పేట వీరభద్ర స్వామి వారి మూలవిరాల్‌కు ఆలయ కమిటీ ఛైర్మెన్ గుడి బండయ్య, కళ్యాణి దంపతులు వెండి ముఖ కవచాన్ని బహుకరించారు. 70వేల రూపాలయ వ్యయంతో తయారు చేయించిన వెండి ముఖ కవచాన్ని స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీశైల గురుకుల వేద పాఠశాల అర్చకులు యం.శివశంకరస్వామి సమక్షంలో అందజేయగా అర్చకులు స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాత గుడి బండయ్య, కళ్యాణి దంపతులు మాట్లాడుతూ స్వామివారికి వెండి ముఖ కవచం చేయించే పుణ్యకార్యం తమ చేతుల మీదుగా జరుగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు గణప శంకరయ్య, కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన వక్తృత్వ పోటీలు


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో మూడవ రోజు వ్యాసరచన వక్తృత్వ పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జి.వి రమణ, డాక్టర్ పతికి రమేష్ నారాయణ, డాక్టర్ ఏ కిరణ్ కుమార్ లైబ్రరియన్, వెంకట రంగయ్య లైబ్రరియన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు అందరు గ్రంథాలయ ఉద్యమ నాయకులైన రంగనాథన్, గడిచేర్ల హరిసర్వోత్తమారావు, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం వారి సేవలను కొనియాడారు. ఆ తదుపరి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరియన్ పి కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి గోవిందు, సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జిఎమ్ బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను టెట్ పరీక్షల నుండి మినహాయించాలి

**- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజాకి వినతి పత్రం అందించిన ఎస్‌టియు నేతలు**

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

విజయవాడలో దాసరి భవన్‌లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజాని అనంతపురం జిల్లా శాఖ కలిసి టెట్‌పై రివ్యూ పిటిషన్ వేసి ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల నుండి మినహాయించుటకు తమ వంతు కృషి చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులకు తప్పని సరిగా టెట్ రాయలనడం అన్యాయమని టెట్ నుండి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు వి.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బి.సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు, పివి.శివయ్య చారి జిల్లా కార్యదర్శి బి.సుధాకర్, ఎస్‌టియు నాయకులు సుబ్బారెడ్డి, రమణారెడ్డి, సుంకన్న, వీరచంద్ర యాదవ్ తదితరులు కోరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**-95 మందికి పరీక్షలు, ఆపరేషన్ల కోసం 30 మంది ఎంపిక**


ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ల కోసం ఎంపికైన వారు

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కర్నూల్‌కు చెందిన సుశీల నేత్రాలయ, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీచే రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. శిబిరంలో కంటి వైద్యులు డాక్టర్ సుధాకర రావు బృందం 95 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఎంప్లాయిస్ (ఈహెచ్ఎస్) హెల్త్ కార్డు ద్వారా కంటిలో శుక్లం ఆపరేషన్ల కోసం 30 మందిని ఎంపిక చేశారు. శిబిరం అనంతరం వారిని ప్రత్యేక వాహనంలో కర్నూలుకు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి, కోశాధికారి ఎన్.నారాయణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ ను ఢీకొని ద్వచక్ర వాహనం బోల్తా

**తల్లి, కొడుకుకు తీవ్ర గాయాలు... తల్లి పరిస్థితి విషమం.**

గోరంట్ల నవంబర్ 16 ప్రభాతవార్త


సంఘటన స్థలంలో ప్రమాద దృశ్యం


విషమ పరిస్థితి లో లక్ష్మిదేవి


తీవ్ర గాయాలతో క్షతగాత్రుడు

గోరంట్ల మండలంలోని నారసింపల్లి పంచాయతీ పరిధిలోని షిరిడి సాయిబాబా ఆలయం సమీపంలో కోడూరు గోరంట్ల ప్రధాన రహదారిలో ఆగి ఉన్న టాంకర్ ను ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన లో తల్లి కొడుకుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో చిలమత్తూరు మండలం శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని బీద రెడ్డి పల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి తన తల్లి లక్ష్మీదేవితో కలిసి ఆదివారం రాత్రి గోరంట్లకు వస్తున్న నేపథ్యంలో సంఘటన స్థలం వద్ద వెనుక ఇప్పుడు నుంచి ట్యాంకర్ ను ఢీకొన్న గారు సంఘటన చోటు చేసుకోవడంతో క్షత గాత్రులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని 108 ద్వారా గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించినట్లు తెలిపారు. అయితే లక్ష్మీదేవి పరిస్థితి విషమంగా ఉన్నప్పుడు డాక్టర్ వినోద్ తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అయ్యప్ప భక్తులపై...నిమ్మల శ్రీధర్ ఔదార్యం

**- ఆలయంలో ప్రత్యేక పూజలు...పండితులచే దాత శ్రీధర్‌కు సన్మానం**

**- పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి**

గోరంట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త


ప్రత్యేక పూజల్లో టిడిపి నాయకులు


అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని దామరోడ్డు వద్ద గల అయ్యప్ప సన్నిధానంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, సమాజ సేవకులు, నిత్యశ్రీ గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఇటు భక్తి భావాన్ని అటు సేవా భవాన్ని నిమ్మల శ్రీధర్ చాటుకున్నారు. ఆలయ నిర్వహకులు వెంకటరెడ్డి గురుస్వామి నరసింహులు సూచన మేరకు ఆదివారం నుండి నిత్యం ఆలయ ప్రాంగణంలో అన్నదానం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రారంభం మొదటి రోజు టిడిపి నేత నిమ్మల శ్రీధర్ తన సొంత ఖర్చుతో 100 మందికి పైగా అయ్యప్పలకు అన్నదానం ఏర్పాటు చేసి స్వయంగా ఆయన వడ్డించి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ అన్నదాన కార్యక్రమం సందర్భంగా ఆలయంలోని గర్భగుడి వద్ద వేదపండితులు తారానాథ్‌శర్మ, ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి అనంతరం శాలువాలు, పూలమాలలతో నిమ్మల శ్రీధర్, బాలకృష్ణచౌదరిలను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో గో పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్దంగా నిర్వహించి పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దాత నిమ్మల శ్రీధర్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్పలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, మైనార్టీ నేత అజంతుల్లా, మరెడ్డిపల్లి నరసింహులు, కురుబ మల్లికార్జున, కురుబ మహేంద్ర, మామిడికాయల హరి, సుబహన్, ఆలయ నిర్వాహకులు వెంకటరెడ్డి, కన్నారెడ్డి, డీలర్లు రమేష్, ఎస్వి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలో...7 రోజుల సేవలు అభినందనీయం

**- ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో...కరస్పాండెంట్ కెంపుల లక్ష్మినారాయణ**

గోరంట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న కరెస్పాండెంట్

గోరంట్ల పట్టణంలోని ఏఎన్‌కె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల క్యాంపు ముగింపు సమావేశాలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత ఏడు రోజులుగా కసిరెడ్డిపల్లి ఎస్సి కాలనీలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించి దానిని విజయవంతం చేసినందుకు ఎన్ఎస్ఎస్ పిఓ జయప్రకాష్‌ను అధ్యాపకులను ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఏడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా కసిరెడ్డిపల్లి ఎస్సి కాలనీలో అక్కడి ప్రజలకు కోవిడ్-19, సీజనల్ వ్యాధులు, అక్షరాస్యత పైన వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పైన, డ్రగ్స్, మద్యపానం వలన కలిగే అనర్థాలు మరియు ఎయిడ్స్ వ్యాధిపైన అవగాహన కల్పించారు. అలాగే స్వచ్ఛభారత్‌లో భాగంగా కాలనీలోని పరిసరాలు శుభ్రపరిచారు. ఈ కార్యక్రమాలను విద్యార్థులు నిబద్ధతతో చక్కగా నిర్వహించారని విద్యార్థులను కొనియాడారు. ఇందులో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ జయప్రకాష్, అధ్యాపకులు సుధాకర్, రఘునాథ్‌రెడ్డి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న చలి తీవ్రత..!

**-గణనీయంగా పడిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు**

**-తెల్లవారుజామున కమ్ముకొంటున్న పొగమంచు**

**-జ్వర పీడితులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు**







వైఎస్ఆర్ విగ్రహం కూడలి నిర్మానుష్యంగా ఉన్న దృశ్యం, ప్రధాన రోడ్డులో కమ్మేసిన పొగమంచు , ఆర్టీసీ బస్టాండ్‌లో కమ్మేసిన పొగమంచు

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త

చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. గత వారం 10 రోజులుగా పగటి ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకొంటున్నాయి. చీకటిపడిన తరువాత, తెల్లవారుజాము సమయాల్లో పొగమంచు దట్టంగా కమ్ముకొంటోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్నదెవరో కూడా గుర్తుపట్టని పరిస్థితులు నెలకొంటున్నాయి. పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో వాహనాల రాకపోకలకు సైతం కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చలి తీవ్రత నేపథ్యంలో టీ స్టాళ్లవద్ద జనం గుంపులు గుంపులుగా కనిపిస్తున్నారు. తెల్లవారుజామున సమయాల్లోనే రోడ్లపైకి వచ్చి ఆకుకూరలు, కూరగాయాలు, పాలు, పండ్లు అమ్మే చిరువ్యాపారులు, ఇంటింటికీ తిరిగి దిన పత్రికలను చేరవేసే పేపర్ బాయ్స్ చలికి వణుకుతూనే తమ విధులు నిర్వహిస్తున్నారు. రబీ పంట కాలంలో కావడంతో రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో కూలీలతో సేద్యం పనుల కోసం పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాయి. కాగా వాతావరణంలో మార్పుల కారణంగా అనేకమంది జలుబు, దగ్గు, జ్వరాలతో బాధపడుతుండగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. మరో రెండు రోజుల్లో వాయుగుండం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండటంతో వాతావరణం మరింత చల్లబడి ఉష్ణోగ్రత్తలు గణనీయంగా పడిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి.

## వెంకటేష్ హెగ్డేకు సహకారి రత్న అవార్డు; ఎం. పి. డా.సయ్యద్ నాసిర్. హుస్సేన్ అభినందనలు

బళ్లారి. నవంబర్ 16(ప్రభాత వార్త):

రాజ్యసభ సభ్యుడు, ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి మరియు జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ఇన్‌చార్జ్ డాక్టర్ సయ్యద్ నాసిర్ హుస్సేన్, నగరంలోని తన స్వగృహ కార్యాలయంలో కర్ణాటక ప్రభుత్వం నుండి "రాష్ట్ర సహకారి రత్న" అవార్డు అందుకున్న కె పి సి సి మీడియా వక్త వెంకటేష్ హెగ్డేను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన వెంకటేష్ హెగ్డే సామాజిక సేవా రంగంలో సేవలు అందిస్తుండడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి కేపిసిసి మీడియా ఇన్చార్జిగా ఉంటూ అందరితోనూ ఉత్తమ వ్యక్తిగా ఉన్నారని మరిన్ని అవార్డులు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుమాయున్ ఖాన్, ప్రచార కమిటీ నగర అధ్యక్షుడు వీరన గౌడ, హోసుర స్వామి ఇతరులు హాజరయ్యారు.


వెంకటేష్ హెగ్డేను సత్కరిస్తున్న ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్

## 22, 23 తేదీల్లో బళ్లారిలో 45వ రాష్ట్ర స్థాయి వెటరన్ క్రీడాపోటీలు


ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న శాంతాబాయి కట్టేమనె

బళ్లారి. నవంబర్ 16(ప్రభాతవార్త):

ఈ నెల 22 , 23 తేదీల్లో జిల్లా స్టేడియంలో రెండు రోజుల క్రీడలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ బళ్లారి జిల్లా అధ్యక్షురాలు శాంతబాయి కత్తిమణి తెలిపారు. నగరంలోని పత్రికా భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, 30 నుండి 100 సంవత్సరాల వయస్సు గల అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ క్రీడలు ఐదు విభాగాలలో జరుగుతాయి. 100 మీటర్ల నుండి 5000 మీటర్ల పరుగు పోటీలు, త్రోయింగ్ మరియు జంపింగ్ పోటీలు నిర్వహిస్తునామన్నారు. కొన్ని క్రీడలు 65 సంవత్సరాల వయస్సు గల పోటీదారులకు నిషేధించబడ్డాయి. వికలాంగులకు కూడా ఈ క్రీడల్లో అవకాశం ఇవ్వబడుతుందన్నారు. పోటీలో మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు ఇవ్వబడతాయి. ఈ క్రీడా కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొన్న వారికి డిసెంబర్ 13 మరియు 14 తేదీలలో తమిళనాడులోని తిరువణ్ణామలైలో జరిగే దక్షిణ భారత క్రీడలలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో దాదాపు 60 నుండి 70 మంది న్యాయనిర్ణేతలు పాల్గొని విజయవంతం చేస్తారని ఆయన అన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు రాష్ట్ర మరియు జిల్లా విభాగాలు వసతి మరియు ఆహారాన్ని సమకూర్చడం జరుగుతుందని చెప్పారు. ఈ ఈ సందర్భంలో రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్, కోశాధికారి డి.ఎస్. దొడ్డయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణ్ ,విజయ్ అబ్దుల్ మునాఫ్ పాల్గొన్నారు.

## బళ్లారి మేయర్ గా గాదెప్ప... డిప్యూటీ మేయర్ ముబీన ఎన్నిక

బళ్లారి. నవంబర్ 16(ప్రభాతవార్త):

బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా 23వ వార్డు సభ్యుడు పి.గాదెప్ప ఎన్నికయ్యారు. మేయర్ పదవికి శనివారం జరిగిన ఎన్నికల్లో గాదెప్ప, ప్రభంజన్ కుమార్ ,ఆసిఫ్ నామినేషన్లు దాఖలు చేశారు. బెంగళూరు నుంచి కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులు వెంకటేష్, మాజీ మంత్రి బి. నాగేంద్ర, రాజ్యసభ సభ్యుడు నాసిర్ హుస్సేన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్ కుమార్, ఆసిఫ్‌లను నామినేషన్లను ఉపసంహరించుకునేలా ఒప్పించడంతో గాదెప్ప ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికయ్యారు. అదేవిధంగా గ్రామీణ నియోజకవర్గంలోని 28వ వార్డుకు చెందిన ముబీనా డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి, అల్లంప్రశాంత్ బి. రామప్రసాద్ మరియు ఇతరులు పాల్గొని నూతన మేయర్, డిప్యూటీ మేయర్ లను పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.


నూతన మేయర్ గా ఎన్నికైన గాదెప్పను అభినందిస్తున్న దృశ్యం

## కన్నుల పండువగా భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవం

**-ఆలయ 15వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు**

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త



ప్రత్యేకంగా అలంకరించిన వీరభద్రస్వామి మూలవిరాట్

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోగల పేట వీరభద్రస్వామి ఆలయంలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక శుద్ధ ద్వాదశి ఆదివారం ఉదయం అభిజిత్ లగ్నంలో కన్నుల పండువగా జరిగింది. ఆలయ 15వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం నుండి మేళతాళాలు నడుమ గంగనీరు, స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా



భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయానికి చేర్చారు. శ్రీశైలం గురుకుల వేదపాఠశాల అర్చకులు యం.శివ శంకరస్వామి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా వీరభద్రస్వామి తరుపున వి.యం.పల్లవి, కేదారనాథ్, భద్రకాళీ అమ్మవారి తరపున ఆర్.వి.లావణ్య, జె.సోమశేఖర్ దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుడి బండయ్య, బుశెట్టి విశ్వనాథ్, గౌరవాధ్యక్షులు గణప శంకరయ్య, ఉపాధ్యక్షులు బుశెట్టి వీరేంద్రకుమార్, కందూరు జగదీష్, కార్యదర్శులు ఎత్తినెట్టి జగన్నాథ్, యం.కె.శేఖర్ ఆచారి, ఉప కార్యదర్శులు కె.యం.విశ్వేశ్వరబాబు, పాలేటి శేఖర్, కోశాధికారి కందూరి హేమాద్రి, కార్యవర్గ సభ్యులు మఠం నాగభూషణం, గుడుదూరు నరేంద్రకుమార్, యం.సూర్యప్రకాష్, బి.బేకరి రుద్రప్ప, ఆర్.బసవరాజు, బుశెట్టి తిప్పయ్య గుప్త, భుశెట్టి శ్రీకాంత్, బుశెట్టి సురేష్, గిద్దలూరు శంకర్, మఠం మంజు, గుడి వీరేష్, జె.రాజేష్, కలవల వెంకటసుబ్బయ్య శెట్టిలతోపాటు కళ్యాణోత్సవ నిర్వహణ దాతలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

**-ఉరవకొండ శాఖా గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి**

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త

గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు గోపాల్, పాలాక్షి, శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు ఆదివారం శాఖాగ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా



గ్రంథాలయం ఉద్యమకారుల చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

హాజరుకాగాగ్రంథాలయఉద్యమకారులు డాక్టర్ఎస్.ఆర్.రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్లహరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలు ఏర్పడటానికి కారణమైన వారి గూర్చి తెలుసుకొని గ్రంథాలయాలను వినియోగించుకొని అభివృద్ధి పథంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, నవంబర్ 16 ప్రభాతవార్త



వధువరులను ఆశీర్వదిస్తున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుండుమలను సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. అగళి మాజీ ఎంవిటిని పుట్టమ్మ కుమార్తె వివాహానికి అగళి ఆర్కె కళ్యాణ మంటపంలో హాజరై వధువరులను ఆశీర్వదించారు. అదే విధంగా మడకశిర యాదవ కళ్యాణ మంటపంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివలింగప్ప కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. రొళ్ల మండలం జిజిహట్టి గ్రామంలో జరిగిన ఓంకార స్వామి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. శిర అన్నపూర్ణేశ్వరి కళ్యాణ మంటపంలో అమరాపురం మండలం హనుమంతనపల్లి మాజీ సర్పంచు చిక్కన్న కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, నాయకులు శివలింగప్ప, శివకుమార్, జయరామ్, షౌకతలి, బూతరాజు తదితరులు ఉన్నారు.

## మాలల వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

అమరాపురం నవంబర్ 16 ప్రభాతవార్త



సమావేశంలో పాల్గొన్న దృశ్యం

మడకశిర నియోజకవర్గంలోని మాల సోదరులు రాజమండ్రి జిల్లా పోలవరం మండలం పోలవరం గ్రామం నందు మాజీ పార్లమెంట్ సభ్యులు జీవి హర్ష కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మాలల వనసమారాధన కార్యక్రమంనకు ఆదివారం పాల్గొన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలల స్వప్న సింహంగా పిలువబడే జి వి హర్షకుమార్ , చింతలపూడి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా ల ఆహ్వానం మేరకు మడకశిర నియోజకవర్గం లోని మడకశిర మాల మహానాడు తాలూకా కార్యదర్శి కే సోమకుమార్ , తాలూకా ఉపాధ్యక్షుడు కే ఈ జయరామప్ప , మె వ అధ్యక్షులు కాచికుంట వెంకటేష్ , మె వ ఉపాధ్యక్షులు పుల్లికుంట ఆర్ .మల్లికార్జునయ్య, గుడిబండ మండల అధ్యకులు ఎం ఆర్ మూర్తి , గుడిబండ మండల న్యాయ సలహాదారు ఎం బసవరాజు , మడకశిర మండల సలహాదారు ఎం సోమన్న , యువ నాయకులు విపసముద్రం నరసింహమూర్తి తదితరులుపాల్గొనడం జరిగిందని మాల మహానాడు సోదరులు తెలిపారు. మాలల హక్కుల సాధన కోసం మాజీ ఎంపీ హర్ష కుమార్ కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ

రొళ్ల నవంబర్16 ప్రభాతవార్త:



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్సీ స్థానిక నాయకులు

ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. మండలంలోని జిజిహట్టి గ్రామంలో ఆదివారం జరిగిన ఓంకార్ స్వామి వివాహ వేడుకలో వధూ వరుల కుటుంబ సభ్యుల పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్థానిక నాయకులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యాడ్ చైర్మన్ గురుమూర్తి,రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ్, మాజీ ఎంపీపీ కృష్ణప్ప, మాజీ జెడ్పిటిసి సన్నతిమ్మప్ప, నాయకులు మీసేవ వెంకటేష్, మారుతి, భరత్, హేమంత్, తదితర స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పప్పు శనగ పంట చేను ధ్వంసం

వజ్రకరూరు నవంబర్ 16 ప్రభాతవార్త



ధ్వంసం చేసిన పంటను పరిశీలిస్తున్న ఏఎస్ఐ రమేష్

మండలంలోని కమలపాడు గ్రామంలో తిమ్మక్క అనే మహిళ రైతుకు సంబంధించిన పొలంలో పప్పు సెనగ పంటను గ్రామానికి చెందిన కొందరు ధ్వంసం చేసినట్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు ఒకటిన్నర ఎకరం పొలంలో పప్పు శనగ పంటను సాగు చేస్తుంది. ఈ పొలం పై కోర్టు లో వాజ్యం నడుస్తుంది. ఈనెల 14వ తేదీ రాత్రి సమయంలో ట్రాక్టర్ తో పంటను ధ్వంసం చేసినట్లుతెలిపింది. అనుమానితులు పేర్లను పోలీసులకు తెలిపింది. ఆదివారం ఘటన స్థలాన్ని ఏ ఎస్ ఐ రమేష్ సందర్శించి పరిశీలించారు. దౌర్జన్యంగా తన పొలాన్ని దున్నిన వారిపై చర్యలు తీసుకుని మరలా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి , పంట నష్ట పరిహారాన్ని కూడా ఇప్పించాలని ఫిర్యాదు చేసింది.విచారించి తగు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్సై నాగస్వామి తెలిపారు.

## గురు భక్తికి ప్రతీక పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అమరాపురం నవంబర్ 16 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు ఆదివారం 2006 07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం హేమావతి ఉన్నత పాఠశాల ఆవరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అప్పటి గురువులు ప్రధానోపాధ్యాయుడు రామచంద్రరావు, లింగప్ప, చలపతి, చిక్కన్న, శేషశయనా, నాగరత్నమ్మ, అరుణ, సురేఖ ,ఆంజనేయులు, ఈరన్న, యతీష్ ,రసూల్ బాషా, తదితర ఉపాధ్యాయ బృందంపాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. ఇప్పటి ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రావు మాట్లాడుతూ దాదాపు 20 ఏళ్ల నాటి గురు శిష్యులు అనుబంధాన్ని చాటి చెప్పడానికి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించడం శిష్యులకు గురువుల పట్ల ఉన్న భక్తికి నిదర్శనం అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఎంతోవ్యయ ప్రయాసంతో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు రావడం కష్టతరమైన కూడా ఇష్టపూర్వకంగా రావడం పట్ల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులచేఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లతో పాటు స్పోర్ట్స్ టీ షర్టులను మరియు పాఠశాలకు ఫర్నిచర్లను అందజేసి తమ వంతు పాఠశాలకు చేయూత అందించారు. అనంతరం గురువులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ జయరాం, కానిస్టేబుల్ నాగరాజు, జిల్లా వైకాపా ఎస్సీ సెల్ ఎడ్యుకేటివ్ మెంబర్ బిడి మూర్తి, కార్యదర్శి మహేష్,సన్నప్ప, జనసేన అనిల్, ఆలుగుండే గౌడ్, నాగరాజు, ఎర్రగుంటప్ప, భరత్, నరసింహమూర్తి, సురేష్ ,ధనుంజయ తదితరులతోపాటు పూర్వ విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల వారోత్సవాలు

రొళ్ల, నవంబర్ 16 ప్రభాతవార్త:



జెండాను ఆవిష్కరిస్తున్న సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి

అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాలను రొళ్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ సహకార సంఘాల 72వ దినోత్సవాన్ని నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి కార్యాలయావరణంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధే సహకార సంఘాల అసలైన లక్ష్యమన్నారు. మా సంఘం ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు సేవలు పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈరన్న,సింగల్ విండో డైరెక్టర్ భరత్ కుమార్, రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, మాజీ ఎంపీపీ కృష్ణప్ప, తుబిన కుంట నాగేంద్ర, హేమంత్, మీసేవ వెంకటేష్, కాకి మూర్తి, రవి, సీఈఓ హనుమంతరాయప్ప మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సంధారాఘవ ఆర్థికసాయం

ధర్మవరంటౌన్, నవంబరు 16 ప్రభాతవార్త



బాదితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న తారకట్రస్టుసభ్యులు

ధర్మవరం పట్టణంలోని తారకరామాపురంకు చెందిన చేనేత కార్మికుడు బద్దెల సుబ్బయ్య(50) ఆదివారం మృతిచెందాడు. దీంతో మృతుని కుటుంబసభ్యులు అంత్యక్రియల కోసం పడుతున్న ఇబ్బందులను గమనించి తారక్ ట్రస్టు సభ్యులు చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి రూ.10వేలు మొత్తాన్ని సమకూర్చారు.దీంతో ఆ మొత్తాన్ని తారక ట్రస్టు సభ్యులు మృతుని కుటుంబసభ్యులకు అంత్యక్రియల కోసం అందజేశారు.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ...

మడకశిర టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త



జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లు పంచుతున్న జర్నలిస్టులు..

జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మడకశిర పట్టణంలోని ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కాపు రామాంజనేయులు, యూనియన్ గౌరవ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, గోవిందప్ప, కృష్ణారెడ్డి, హనుమంతు గౌడ్, ఇర్ఫాన్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరి, యూనియన్ నాయకులు మంజునాథ్,నగేష్, నాగరాజు, బీహెచ్, నాగరాజు, హరి ప్రసాద్, వి.నాగరాజు, ఎస్.వి రామాంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, శివరాజ్,డాక్టర్ నేహ, ఆసుపత్రి సిబ్బంది, రోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం లో మొక్కలు నాటిన విద్యార్థులు..

మడకశిర టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త.





ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటుతున్న దృశ్యం.

పట్టణ పరిధిలోని చీపు లేటి వార్డులో స్థానిక ఎస్వైటీఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఏడవ రోజులో భాగంగా చీపులేటి వార్డులో విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలునాటారు.పర్యావరణ పరిరక్షణభాగంగా మొక్కలు నాటినట్లు ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం అధికారులు తెలిపారు. ఎస్వైటిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఎన్ఎస్ఎస్ క్యాంప్లో భాగంగా గ్రామంలో వివిధ పనులు చేపట్టినట్లు తెలిపారు. వార్డులో ప్రజలు వారం రోజులపాటు క్యాంపుకు ఎంతో సహకరించారని ఆయన అన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు రఘునాథ్ రెడ్డి. ఎస్ వై డి టి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయిప్రసాద్. ఎన్ ఎస్ ఎస్.వాలంటీర్లు విద్యార్థులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ, ఉద్యమకారులకు ఘన నివాళి

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త



గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో 58 గ్రంథాలయ వారోత్సవాలో ఆదివారం గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి శాఖా గ్రంథాలయంలో గర్ల్స్ హాస్టల్ విద్యార్థినీలతో కలసి గ్రంథాలయ ఉద్యమ నాయకులకు, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముందుగా అయ్యంకి వెంకటరమణయ్య, యస్ఆర్.రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు గ్రంథాలయ ఉద్యమంలో చేసిన సేవలను కొనియాడుతూ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు 30 మంది పాఠకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళులు

కనగానపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త



చిత్రపటాలకు పూలతో నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గ్రంధాలయం నందు ఆదివారం 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమ కారులైన డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్, గాడి చర్ల హరి సర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణయ్య, పాతురి నాగభూషణం వారి చిత్రపటాలకు మండల గ్రంథాలయ అధికారి కేజీ నాగమణి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి పాటుపడిన మహనీయుల సేవలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని విద్యార్థిని, విద్యార్థులు వీటిని వీటిని ఉపయోగించుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ స్కూల్ హెచ్ఎం శ్యామల, ఉపాధ్యాయులు రంగా రెడ్డి, బాబ్జాన్, శామీమ్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార వారోత్సవాలు

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము) నవంబర్ 16 ప్రభాతవార్త:



అఖిలభారత సహకార 72 వ వారోత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలోని సహకార బ్యాంకు ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార వ్యవస్థ యొక్క ప్రాధాన్యత, గ్రామీణ అభివృద్ధిలో దాని పాత్ర, ముఖ్యంగా రైతులకు అందుతున్న సేవలను అధికారులు, బ్యాంకు చైర్మన్లు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు అని, చిన్న రైతులు, మధ్య తరహా రైతులు, అగ్రిలేబరర్లకు పంట ముందస్తు రుణాలు, వ్యవసాయ అవసరాలకు రాయితీ వడ్డీకే రుణాలు, పశుపాలన–పంటల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అందజేస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయంలో మార్గనిర్దేశం, మార్కెట్ ధరల సమాచారాన్ని అందించడం. అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీలు, రైతులతో ప్రత్యక్ష సమావేశాలు, సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనునట్లు అధికారులుతెలిపారు.ఈ కార్యక్రమంలో జె.ఆదినారాయణ ఇన్చార్జ్ జిల్లా సహకార అధికారి ఎస్.ప్రభాకర్నాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్యాక్స్ చైర్పర్సన్ ఎం.వెంకటరాముడు, సీఈవో ఎ.రవి శంకర రెడ్డి, రైతు సంఘాల ప్రతినిధులు, ప్యాక్స్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆ మహనీయుల సొంత ఆస్తుల వల్లే ప్రగతి పథంలో గ్రంథాలయాలు

**- గోరంట్లలో గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో వారోత్సవాలు**

గోరంట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త



గ్రంథాలయవారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమ కారులైన అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు గ్రంథాలయ అభివృధి కమిటి గౌరవ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హారిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్. రంగనాథన్ తదితరులు గ్రంథాలయ స్థాపన కొరకు వాటి అభివృద్ధికి, గ్రంథాలయాలు ప్రగతి వైపు నడిపించే ప్రయత్నంలో వారి యొక్క సొంత ఆస్తులు దానం చేయడంతో పాటు వ్యక్తిగత జీవితం సైతం త్యాగం చేసి పౌర గ్రంథాలయాల కోసం పని చేసిన మహనీయులు అని వారి త్యాగాలు పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీదేవి, కమిటీ కార్యవర్గ సభ్యులు నరహరమూర్తి, వెంకటరమణప్ప, లక్ష్మీదేవి, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి

గుంతకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త



గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రథమశ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ కళాశాల లెక్చరర్ పక్కిరప్ప, మున్సిపల్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేఎల్.ఖలీల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారుల సేవలను వారు స్మరించుకున్నారు. గ్రంథాలయంలో లభించే పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనం తప్పనిసరిగా అలవర్చుకోవాలన్నారు. అంతకుముందు ఉద్యమకారులైన గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథులను గ్రంథాలయ అధికారిని కే.సుజాత శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్లు ఆదిలక్ష్మి, హేమలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళులు

గుత్తి, నవంబర్ 16 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ఎం.జి.శాఖ గ్రంథాలయంలో ఆదివారం జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పత్రిక దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికై వారు చేసిన ఉద్యమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామాంజనేయులు, వేణుగోపాల్, సలీం, సిద్ధార్థ, కార్తీక్, షెక్షావలిచ, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా హనుమద్ వ్రతం

గుత్తి, నవంబర్ 16 ప్రభాతవార్త



వ్రతాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని చెరువుకట్టపై వెలసిన శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం కార్తీకమాసం పురస్కరించుకుని హనుమద్ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రకాష్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు గావించారు. అనంతరం వ్రతం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు మరువలేనివి

లేపాక్షి, నవంబర్ 16 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం గ్రంథాలయ ఉద్యమ కారులను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉద్యమకారుల చిత్రపటాలకు గ్రంథాలయాధికారి ఆర్.మల్లికార్జున, స్టోర్ డీలర్ చంద్రన్న, మూర్తి పాఠకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కోసం అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్ఆర్ రంగనాథ్, పాతూరి నాగభూషణం, మొదలగు వారు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి వల్లనే స్వాతంత్ర ఉద్యమం సమగ్రంగా ముందుకు తీసుకుపోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రా వాసి ఔదార్యం...అయ్యప్ప గుడికి రూ.50 వేలు విరాళం

గోరంట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని దామరోడ్డులో గల అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం ఆగ్రా ప్రాంతానికి చెందిన అయ్యప్ప భక్తుడు వికె గోయల్ తన వంతు బాధ్యతగా 50వేలవిరాళాన్ని ఆలయ అభివృద్ధికోసం అందజేసి తనభక్తి భావాన్ని సేవా భవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆలయ ప్రాంగణంలో ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులుకు ఫోన్ పే ద్వారా50వేలు ట్రాన్స్ఫర్చేశారు. ఈకార్యక్రమంలోపలువురు పాల్గొన్నారు.



ఆలయానికి విరాళం అందజేస్తున్న దాత

05ATP16_05ATP16.qxd 16-11-2025 PM 10:45 Page 1



## 18న సామూహిక రుద్రాభిషేకం

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త



ఉమా సహిత చంద్రమౌళీశ్వరస్వామి

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీలక్ష్మీసత్యనారాయణ స్వామి, ఉమా సహిత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18వతేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఆలయ అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో శివలింగాలకు సామూహిక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం శ్రీగణపతిపూజ, శ్రీఉమాచంద్రమౌళీశ్వర స్వామికి షోడశోపచార పూజ, ఏకవార క్షీర రుద్రాభిషేకము, పంచామృతా భిషేకం, శివలింగాలకు సామూహిక రుద్రాభిషేకం, మహానైవేద్యం, మహా మంగళహారతి, కార్తీకమాసం మహత్యం, కేదారేశ్వర కథ వివరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదేవిధంగా శ్రీసాయి భక్తబృందం మహిళలచే లలిత సహస్రనామ పారాయణం గావించనున్నారు. భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకోవాలని అర్చకులు కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త



మృతి చెందిన వరప్రసాద్

తాడిపత్రి పట్టణ సమీపంలోని చుక్కలూరు రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీ కొన్న సంఘటనలో వడిత్య వరప్రసాద్ (28) అనే యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. గుమ్మగట్టకు చెందిన వడిత్య వరప్రసాద్ నెల రోజుల క్రితం తాడిపత్రికి కూలి పని నిమిత్తం వచ్చాడు. ఆదివారం రాత్రి వడిత్య వరప్రసాద్ చుక్కలూరు ఫ్యాక్టరీ రోడ్డులో నడుచుకుంటూ వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో తలకు రక్తగాయాలు కాగా చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి 108లో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## ఘనంగా అయ్యప్పస్వాముల శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న అయ్యప్పమాలదారులు

యాడికి, నవంబర్ 16 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్పస్వాముల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వాములకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటుకు అంకురార్పణలో భాగంగా ఉదయం అయ్యప్పస్వామి గుడి నుండి దాదాపు 101 కళశాలతో అయ్యప్పస్వాములు శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా యాడికిలోని అందరి దేవతలకు టెంకాయలు కొట్టి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్రాంతి వరకు అయ్యప్పస్వామి గుడిలో అయ్యప్ప మాలదారణ వేసిన భక్తులందరికీ మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం, రాత్రికి అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అయ్యప్పస్వామి గుడి కమిటీ వారు తెలియజేశారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా తాడిపత్రి శాఖా గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. గ్రంథాలయ ఉద్యమకారులై డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, గాడి చర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణయ్య, తదితరులు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవను కొనియాడారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని ఈ విజ్ఞాన నిలయాలను ఉపయోగించుకుని విద్యార్థినీ విద్యార్థులు అభివృద్ధి చెందాలని గ్రంథాలయ అధికారి బి.రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సత్యప్రసాద్, రిటైర్డ్ హెచ్ఎం ఆదినారాయణస్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్.వీరారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## శివసాయిమందిరంలో ఆటవస్తువులు ఏర్పాటు





ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆటవస్తువులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయి మందిరం సాయిబాబా ఆలయంలో ఆవరణలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిలు దాదాపు 5 లక్షల రూపాయల సొంత ఖర్చుతో ఆటవస్తువులను ఏర్పాటు చేయించారు. సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తుల పిల్లల సౌకర్యార్థం ఈ ఆట వస్తువులను సాయిబాబా ఆలయంలో ఆవరణలో ఏర్పాటు చేయించారు.

## అనారోగ్యంతో మహిళ కండక్టర్ మృతి

కదిరి, నవంబర్ 16 ప్రభాతవార్త



శ్రీవాణి (ఫైల్‌ఫోటో)

కదిరి ఆర్టిసి డిపోలో మహిళా కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీవాణి(50) అనారోగ్యంతో బాధ పడుతూ అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. 2010న కదిరి డిపోలో కండెక్టర్‌గా విధుల్లో చేరి అనారోగ్యకారణాలతో విధులకు దూరంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విధుల్లో అధికారుల ప్రశంసలు అందుకున్న శ్రీవాణి ఆకస్మిక మరణం విచారకరమని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు హరిమోహన్, గోపాల్‌కృష్ణ, బాషా, ఎన్ఎంయు అసోషియేషన్ నాయకులు ఎన్వి.రమణ, భైరిశెట్టిలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈమె భర్త ధర్మవరం డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారని, శ్రీవాణికి ఒక కొడుకు, కుమార్తె ఉన్నారు.

## ఎమ్మెల్యే శ్రావణిశ్రీని విమర్శించేవారు ఏ పార్టీకి చెందినవారో నిర్ధారణ చేసుకోండి

- అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీలోనా, వైసిపిలోనా
- ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మీదికాదు
- విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పుట్లూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని విమర్శించే ముందు మీరు ఏ పార్టీకి చెందినవారో నిర్ధారణ చేసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం కొంతమంది వారు ఏ పార్టీకి చెందిన వారో వారికే తెలియక మండలంలో అభివృద్ధి చేసి చూపించాడు మా నాయకుడు అంటూ విలేకరుల సమావేశంలో ప్రస్తావన చేసిన విషయమై ఆదివారం మండల కేంద్రంలో టిడిపి నాయకులు రామాంజనేయులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ప్రెస్‌మీట్ నిర్వహించి ఎమ్మెల్యే శ్రావణిశ్రీపై విమర్శలు చేసిన వారు ముందుగా ఏ పార్టీకి చెందినవారో క్లారిటీ ఇవ్వాలన్నారు. ప్రస్తుత వైసిపి సమన్వయకర్త, సీనియర్ నాయకులు 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే శ్రావణిశ్రీ అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తూ, ప్రజలతో మమేకమై ఉన్నారన్నారు. ప్రస్తుత సమన్వయకర్త మీ నాయకుడు ఏ ప్రభుత్వంలో అభివృద్ధి చేశారో మీకు తెలియదా అని విమర్శించారు. పుట్లూరు మండల కేంద్రంలో జూనియర్ కళాశాల తాను కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాథమిక విద్యాశాఖమాత్యులుగా వున్న సమయంలో ప్రారంభోత్సవం చేశారు కానీ ఇప్పటికీ కూడా భవనం నిరుపయోగంగా వుందన్నారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ నిరూపయోగంగా వున్న కళాశాల భవనాన్ని సందర్శించి ఎస్‌సి హాస్టల్ భవనంగా మార్చేందుకు నివేదికలను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా కాలువలను కూడా శుభ్రం చేయని పరిస్థితి అని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దాదాపు 5 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి కాలువల్లో పేరుకు పోయిన మట్టిని తొలగించడంతో పాటు, కాలువల గేట్లు మరమ్మతులు చేయించిన ఘనత ఎమ్మెల్యే శ్రావణిశ్రీదేనన్నారు. మీరు ఏ పార్టీకి చెందినవారో మీకే స్పష్టత లేక మా నాయకుడు అభివృద్ధి చేశాడు అంటూ శంఖం ఊదు తున్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వపాలనలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నారెడ్డి, కులశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రాజు, ఆదినారాయణరెడ్డి, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి న్యాయం చేసిన హెచ్‌ఆర్‌ఏజె టీం



చెక్కు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

బాధితురాలికి హెచ్‌ఆర్‌ఏజె టీం న్యాయం చేసింది. వివరాలు వున్నాయి. తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీకి చెందిన పట్టా హాజీపీరా కుమారుడు సాధిక్‌వలి గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. సాదిక్‌వలీకి భార్య అరిఫా, కూతురు హలీమా అంజుమ్ ఉన్నారు. భర్త మరణించిన అరిఫాను, కూతురు హలీమా అంజుమ్‌ను ఇంటిలో నుంచి అత్తామామలు గెంటివేశారు. ఆటో డ్రైవర్ అయిన అరిఫా తండ్రికి ఇంటిలో పెళ్లి గాని ఇద్దరు ఆడపిల్లలతో పాటు భర్త చనిపోయి పుట్టింటికి చేరిన అరిఫాను అరిఫా కూతురి పోషణ భరించడం కష్టంగా మారింది. దీంతో తన బిడ్డకు న్యాయం చేయాలని తాడిపత్రి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ చేశారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు కాబట్టి కొడుకు చనిపోయిన దుఃఖంలో మేమున్నాం మాకు కోడలికి వారి పెళ్లికి ఎటువంటి సంబంధం లేదని అత్తామామలు పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం పెద్ద మనుషుల సమక్షంలో తెలియజేశారు. గత సంవత్సరం నుంచి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో అరిఫా తండ్రి అల్లాబకాష్ హెచ్‌ఆర్‌ఏజె ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతిని కలిసి పరిస్థితిని వివరించగా అరిఫాకు హలీమా అంజుమ్‌కు తప్పక న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. దీంతో హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు ఈ సమస్యను ఒక సవాల్‌గా తీసుకొని పట్టా హాజీపీరా ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు. దాదాపు 33 రోజులు తర్వాత సమస్యను పరిష్కరించి అరిఫాకు హలీమా అంజుమ్‌కు న్యాయం జరిగేలా చేశారు. అరిఫా అత్తమామలు నాలుగు లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కును అరిఫాకు ఇచ్చారు. హలీమా అంజుమ్ చదువు మరియు పెళ్లి పూర్తి బాధ్యతను పట్టా హాజీపీరా చూసుకునేలా ఒక అగ్రిమెంట్ రాయించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, కరుణాకర్, మహబూబ్‌బాషా, శంషాద్, నాగబాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమ నాయకులకు నివాళులు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పుట్లూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

58 గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పుట్లూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి బి.నారాయణరెడ్డి, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి అనాటి గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న గ్రంథాలయ ఉద్యమ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి స్మరించుకున్నారు. ముందుగా ఉద్యమనాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ ఉద్యమంలో వారు చేసిన సేవలను విద్యార్థులకు, పాఠకులకు తెలియచేశారు.

## నేడు సీపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు రాక



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

కదిరి, నవంబర్ 16 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు నేడు(సోమవారం) కదిరికి రానున్నట్లు సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జగన్‌మోహన్, సాంబశివలు తెలిపారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. కదిరి పట్టణంలో నేడు ఉదయం 11 గంటలకు అక్టోబర్ విప్లవం-విశిష్టత అంశంపై జరుగుతున్న జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సీనియర్ నాయకులు జి.ఓబులు హాజరవుతారన్నారు. సదస్సు సందర్భంగా 10 గంటలకు రోడ్లు, భవనాల అతిథి గృహం నుంచి కోనేరు సర్కిల్‌లోని ఎస్‌కె ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, . సమావేశంలో రామ్మోహన్, బాబ్‌జాన్, సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మండలంలో వరుస చోరీలు ప్రజల్లో ఆందోళన

ముదిగుబ్బ. నవంబర్ 16. ప్రభాతవార్త



చోరీకి పాల్పడుతున్న వ్యక్తి

ముదిగుబ్బ మండలంలో వరుస చోరీలు ప్రజలను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. గత నెల రోజులుగా ఈ దొంగతనాలు పోలీసులకు పెను సవాల్గా మారాయి. మండల పరిధిలోని బోధనాంపల్లి బూదలమ్మ గుడిలో మంగళ మడక లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన చోరీలు పోలీసుల ను అప్రమత్తం కావడానికి కారణమయ్యాయి. ఇటీవలే వీటి వెనుక ఉన్న నిందితులను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపినప్పటికీ దొంగతనాల పరంపర మాత్రం ఆగలేదు. ఇదే క్రమంలో చెంచు గారి పల్లి గ్రామంలో గొర్రెల దొంగతనం ప్రయత్నం జరిగింది అక్కడి ప్రజలు వెంటనే అప్రమత్తమై అడ్డుకోవడంతో దొంగలు పరారయ్యారు. అనంతరం అదే గ్రామ సమీపంలోని ఒక దుకాణంలో చోరీ జరిగినట్టు తెలిసింది దుకాణం వద్ద సీసీ కెమెరాలతో దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల పుట్టేసి రికార్డ్ అయినట్టు పోలీసులు వెల్లడించారు. సత్య సాయి బాబా శతజయంతి వేడుకల నేపథ్యంలో పోలీసులు బందోబస్తు పనుల్లో నిమగ్నమై ఉండటాన్ని గమనించిన దొంగలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వరుసగా దొంగతనాలకు పాల్పడు తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు మండలంలో భద్రతా చర్యలను మరింత కఠిన తరం చేయాలని రాత్రిపూట పహారా బలగాలను పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా మండల కేంద్రమైన ముదిగుబ్బలో కూడా దొంగ తనాలు జరుగుతున్న రాత్రిపూట పోలీసుల పహారా లేక పోవడంతో విచ్చల విడిగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల పోలీ సులు అప్రమత్తమై గంజాయి బ్యాచ్ను అరెస్ట్ చేసి జైలుకు పంపించడం జరిగిన ఏ సమయంలో ఏ పక్క నుండి దొంగలు ఇళ్లల్లో పడి దొంగతనాలకు పాల్పడతారు అని ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు ఈ నేప థ్యంలో పోలీసు ఉన్నతాధికారులు రాత్రిపూట మరికొంతమంది పోలీసులను మండల కేంద్రంలో గస్తీ తిరిగేలా చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

## ఉద్యమకారుల సేవలు ఎనలేనివి

పెద్దవడుగూరు, నవంబర్ 16 ప్రభాతవార్త



ఉద్యమకారుల సేవలను వివరిస్తున్న దృశ్యం

గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు ఎనలేనివని గ్రంథాలయ అధికారి పి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పెద్దవడుగూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.నారాయణస్వామి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ శేషంరాజు, బి.నారాయణ, వై.సూర్యనారాయణరెడ్డి హాజరై గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్డ్ హెచ్ఎం నారాయణస్వామి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్రను, అలాగే భారత స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయ ఉద్యమం యొక్క పాత్రను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. రిటైర్డ్. ప్రిన్సిపాల్. శేషం రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకుని గ్రంథాలయంలో ఉన్న చిన్న పిల్లల పుస్తకాలు కథల పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుని జ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయధికారి పి.వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## జిల్లా సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జట్ల ఎంపిక

అనంతపురం సిటీ, నవంబర్ 16 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా బేస్‌బాల్, సాఫ్ట్ బాల్ జట్లను ఎంపిక చేశారు. ఆర్డిటి మైదానంలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్-17 బాలబాలికల సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జట్ల ఎంపిక కార్యక్రమానికి సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ కార్యదర్శి గాయత్రి, సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఏపి సిఇఒ వెంకటేష్‌లు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శిలు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, సుహాసిని, పలులవురు పిడిలు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ ప్రత్యేక శిబిరం




అక్షరాస్యతపై సర్వే నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్-2

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

జాతీయ సేవ పథకంలో భాగంగా స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్-2 జాతీయ ప్రత్యేక శిబిరాన్ని పి.యాలేరు గ్రామ సర్పంచ్ ఎ.రేణుకమ్మ ఆధ్వర్యంలో ఏడవ రోజు కార్యక్రమంలో బాగంగా ఆదివారం అక్షరాస్యతపై సర్వే నిర్వహించారు. ఈ ఎడురోజులలో శ్రమదానం, వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన, బాల్య వివాహాలను అరికట్టడంపై అవగాహన మరెన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతరం ప్రాథమిక పాఠశాలకు వాలంటీర్ల సహాయంతో మైక్ అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎ.ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి మురళీధర్, పాఠశాల హెచ్.ఎమ్. కె.రవి ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు పాల్గొన్నారు.

## 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల మూడవ రోజు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

వ్యాసరచన పోటీలలో జూనియర్ విభాగంలో 6, 7 తరగతులకు స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, సీనియర్ విభాగం లో 8,9,10,తరగతి విద్యార్థులకు డిజిటల్ గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత గురించి పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ పాల్గొనగా పి.కమ్మన్న డిప్యూటీ లైబ్రరియన్ సహా గ్రంథాలయాధికారి డి.గోవిందు పర్యవేక్షించారు. అదేవిధంగా వక్తృవ పోటీలలో జూనియర్ విభాగం 6, 7 తరగతి విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్, గురించి, సీనియర్ విభాగంలో 8,9,10 తరగతి పిల్లలకు విద్యార్థులపై సోసియల్ మీడియా ప్రభావం అనే అంశంపై పోటీలు నిర్వహించారు. పర్యవేక్షకులుగా డిప్యూటీ లైబ్రరియన్ కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి.గోవిందు, న్యాయ నిర్ణేతలుగా రిటైర్డ్ టీచర్ శ్రీరాములు, డాక్టర్ రామలింగమయ్య, ఎక్సయిజ్ రిటైర్డ్ డిఎస్‌పిజె.హరి, రిటైర్డ్ టీచర్ రియాజుద్దీన్ వ్యవహరించారు. వీరిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికీ 20వ తేది జరిగే ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులచే బహుమతి ప్రధానం చేయబడునన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జి.ఎమ్ బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం నింపడానికి వెళ్తుంటే...

## పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదు

- మాజీ ఎమ్మెల్సీ సతీష్ రెడ్డి,
- వైసిపి సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి

కదిరి నవంబర్ 16 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి

ప్రస్తుతం రాష్ట్రంలో నియంత పాలన జరుగుతోందని మాజీ ఎమ్మెల్సీ, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులివెందుల సతీష్ రెడ్డి, సిఈసి సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డిలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మీడియా సమావేశంలో సతీష్ రెడ్డి, పూల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ.. హిందూపురంలో వైసిపి కార్యాలయాన్ని కొంతమంది అల్లరి మూకలు ధ్వంసం చేసి వైసిపి శ్రేణులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుతం చంద్రబాబు పాలనలో ప్రతిపక్ష పార్టీ నాయకులకు కార్యకర్తలకు రక్షణ కరువైందన్నారు. వైసిపి అధికారం ఉన్న సమయంలో పట్టాభిపై జరిగిన వివాదంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ సానుకూలంగా స్పందించి అతనికి రక్షణ నివ్వడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో టిడిపి నాయకులు తీవ్ర స్థాయిలో రెచ్చిపోతూ వైసిపి కార్యకర్తలపై అమానుష దాడులకు పాల్పడుతుండడం హేయమైన చర్య అన్నారు. అంతేకాక తాము హిందూపురంలో తమ కార్యాలయానికి జరిగిన నష్టాన్ని, అక్కడ తమ నాయకులకు కార్యకర్తలకు ఆత్మీయ విశ్వాసం నింపి ప్రజా పక్షాన పోరాటానికి వెళ్తుంటే ఇలా పోలీసులు అడ్డుకోవడం దారుణం అన్నారు. దీంతోపాటు ప్రశ్నించే గొంతుకను నొక్కి పెట్టే విధంగా తమను గృహ నిర్బంధం చేయడం అంటే ప్రజాస్వామ్యం గొంతు కోయడమేనని వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులపై కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆపకపోతే తీవ్రస్థాయిలో ఆందోళనలు ఉద్యమాలు తప్పవన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్ళు తెరిచితమ పార్టీ నేతలకు కార్యకర్తలకు తిరుగుతున్న దాడులపై దృష్టి సారించిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ఘనంగా అఖిలభారత సహకార వారోత్సవాలు



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అమడగూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆదివారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కె.నరేష్, సబ్ డివిజినల్ సహకార అధికారి బి.జనార్ధన, బి.షాహిద్‌బాష, బ్యాంక్ మేనేజర్ సునీత, సూపర్‌వైజర్ బ్రాహ్మచారి, సంఘం సిబ్బంది సూర్యనారాయణరెడ్డి, ఉత్తమరెడ్డి, శ్రీనివాసులు, మాజీ ప్రెసిడెంట్ వెంకటశేషయ్య, సంఘం డైరెక్టర్లు చంద్ర, నరసింహులు, రైతులు హాజరయ్యారు. సంఘం అభివృద్ధిపై మరియు ఆత్మ నిర్బర్ భారత్ సాధకాలుగా సహకార సంఘాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించినారు. రైతులకు లోన్స్ గురించి మరియు ఈ పాక్స్ ద్వారా ఆన్‌లైన్‌లో అన్ని రకాల సేవలు అందిస్తున్నామని తెలియజేశారు.

## ఘనంగా కార్తిక వన మహోత్సవ కార్యక్రమం



విద్యార్థులకు వన మహోత్సవం గురించి తెలియజేస్తున్న అటవీ శాఖ అధికారులు తదితరులు

నంబులపూలకుంట, నవంబర్ 16 ప్రభాతవార్త

కార్తీక వన మహోత్సవాలలో భాగంగా ఆదివారం అటవీశాఖ ఆధ్వర్యంలో తిమ్మమ్మ మర్రిమాను వద్ద కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా "అడవుల రక్షణ వన్యప్రాణుల సంరక్షణ" అనే అంశంపై డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు ఉపన్యాసాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్రాధికారి శ్రీ గుర్రప్ప మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి వారి వారి పుట్టిన రోజున గుర్తుగా ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించాలని, అలాగే కార్తీక మాసం విశిష్టత, ఉసిరి చెట్టు ప్రాముఖ్యత గురించి వివరించారు. తదుపరి గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమానంతరం అందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు హరిప్రసాద్, బాస్కర్, వెంకటేష్, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, నరశింహమూర్తి, రేణుక, రాజేశ్వరి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అండ్ మేనేజ్‌ంట్ కోట అడ్మిషన్లు

కదిరి, నవంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు కదిరి మున్సిపాలిటీ పరిధిలోని బ్లూ మూల్ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అండ్ మేనేజ్‌మెంట్ కోట అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత మంచి శివశంకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈమెరకు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోమవారం నుంచి కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్ 50 సీట్లు, బిఎస్సి కంప్యూటర్ సైన్స్ మేనేజ్‌మెంట్ సీట్లు 12, బిఎస్సి బాటని స్పాట్ అండ్ మేనేజ్మెంట్ సీట్లు 13, బిఎస్సి మ్యాథమెటిక్స్ 25 సీట్లు, బిఎస్సి జువాలజీ 25 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. తమ కళాశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## కన్నులపండువగా శ్రీరంగనాథస్వామి కళ్యాణం

తాడిపత్రిరూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కళ్యాణాన్ని ఆదివారం కన్నులపండువగా నిర్వహించారు. వెలమకూరు గ్రామానికి చెందిన పెద్దయ్యగారి రాఘవరెడ్డి కుటుంబసభ్యులు స్వామివారి కళ్యాణోత్సవాన్ని జరిపించారు. ఇందులో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ, సుగంధపుష్పాలతో శాస్త్రోక్తంగా వేదపండితులు సుబ్బారావు, రంగనాథశర్మలు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామివారి కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. గోవిందనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. హాజరైన భక్తులు నిత్యాన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఒగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ, భక్తులు పాల్గొన్నారు.

